

నెన్నెలలో వరి పంట కోస్తున్న హార్వెస్టర్

## వరి కోతలు ప్రారంభం

***నెన్నెల మండలంలో*** *వరి కోతలు ప్రారంభమయ్యాయి. పంట కోతకు రావడంతో రైతులు మందస్తుగానే హార్వెస్టర్లు, త్రేషర్లతో సిద్ధమయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో 4 వేలకు పైగా ఎకరాల్లో వరి సాగు చేశారు. సన్న రకాలకు భారీగా డిమాండ్ పెరగడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. గతేడాది కంటే ఈ యేడు క్వింటాల్‌కు రూ. 300పైగా పెరిగింది. క్వింటాల్ సన్నరకం రూ.2,700 వరకు ధర పెరిగింది. పంట నూర్పిడి కావడమే ఆలస్యం.. కోనుగోలుదారులు కళ్లాల నుంచే తీసుకుపోతున్నారు. దొడ్డు రకాలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల హార్వెస్టర్లతో నేరుగా పంట నూర్పిడి చేస్తుండగా, మరోపక్క కూలీలతో కోతలు కోసి త్రేషర్లతో నూర్పిడి చేస్తున్నారు. అటు వరి కోతలు చేస్తునే మరో పక్క సాగు నీరు సదుపాయం ఉన్న రైతులు యాసంగి సాగుకు సన్నద్ధమవుతున్నారు.*

**-నెన్నెల, డిసెంబర్ 3**

CLASSIFIED

WANTED


jobs

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# ఎన్నికల వేళ.. ఆగని కొనుగోళ్లు..

- సర్కారు సూచనలతో అధికారుల పర్యవేక్షణ
- వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



న్యూ లోలం వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న కూలీలు

దిలావర్‌పూర్, డిసెంబర్ 3 : ఎన్నికలునప్పటికీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోళ్లు నిర్వహిస్తున్నది. అధికారులు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు. రైతులను రాజు చేసి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌తో పాటు పెట్టుబడి సాయం అందిచడంతో రైతులు వ్యవసాయంపై ఎక్కువదృష్టిపెట్టారు. దిలావర్‌పూర్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో రైతులు వరి సాగు చేశారు. గుట్టల మీది గ్రామమైన చివరికి కదిలి, మాడెగాం గ్రామాల్లో నల్ల బండల్లోనూ సాగు చేశారు. పంటలను కొనుగోలు చేసేందుకు అధికారులు బన్సపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో దిలావర్‌పూర్, కాల్వ, కంజర్, బన్సపల్లి, గుండంపల్లీ, టెంబుర్నీ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిర్మల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో న్యూ లోలం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో 6,232 ఎకరాల్లో వరి సాగు చేయగా, 1,24,640 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రైతులు తమ పంటలను కోసి, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారు.



దిలావర్‌పూర్ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కుప్పలు

### కొనుగోలు చేసిన ధాన్యం..

బన్సపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో 7,289 ధాన్యం బస్తాలను తూకం వేశారు. అలాగే కాల్వలో 2,260, దిలావర్‌పూర్‌లో 8,084, టెంబుర్నీలో 1,509, న్యూ లోలంలో 1750, గుండంపల్లిలో 2,056 బస్తాల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.

### రైతుల ఖాతాల్లో డబ్బు జమ..

దిలావర్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు జమచేశారు. ఎన్నికలు ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చెల్లించింది. రైతులు విక్రయించిన ధాన్యం నుంచి ఒక్క పైసా కూడా కట్ చేయకుండా డబ్బును జమ చేనట్లు అధికారులు తెలిపారు.

### వారంలోనే జమ చేసిన్రు..



*మా గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన. కోనుగోలు చేసిన వారం నుంచి 10 రోజుల్లోనే నా బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ చేశారు. ప్రభుత్వం ఎన్నికలున్నప్పటికీ రైతుల వరి ధాన్యం కొనుగోళ్లపై దృష్టిపెట్టింది. రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే ఇంతటి కార్యక్రమం చేపట్టింది. కొనుగోళ్లపై అధికారులు దృష్టిపెట్టడం ఆనందంగా ఉన్నది.* **- ముత్యం, రైతు**

# కోలిండియా హాకీ పోటీలకు ప్రాబబుల్స్ జట్టు

- ఈ నెల 12 వరకు శ్రీరాంపూర్‌లో కోచింగ్ క్యాంప్




హాకీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు(ఫైల్)

శ్రీరాంపూర్, డిసెంబర్ 3 : సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16 వరకు శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో నిర్వహించనున్న కోలిండియా స్థాయి హాకీ పోటీలకు యాజమాన్యం మైదానాన్ని సిద్ధం చేస్తున్నది. సింగరేణి సంస్థ 8 రాష్ట్రాల బొగ్గు పరిశ్రమల కార్మిక క్రీడాకారులకు కోలిండియా హాకీ పోటీలకు ఆతిధ్యం ఇస్తుంది. అక్టోబర్ 19, 20న శ్రీరాంపూర్‌లో సింగరేణి క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 23 మంది కార్మిక క్రీడాకారులను హైదరాబాద్‌కు చెందిన హాకీ క్రీడా నైపుణులు కొలిండియా హాకీ పోటీలకు ఎంపిక చేసింది. క్రీడాకారులకు శ్రీరాంపూర్‌లో హైదరాబాద్‌కు చెందిన హాకీ క్రీడా కోచ్ కామేశ్వర్‌రావు, రెఫరీ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12 వరకు వారికి అన్ని విధాలా క్రీడా నైపుణ్యతలో శిక్షణ ఇవ్వనున్నారు. కొలిండియా హాకీ పోటీల ప్రాపబుల్స్ జట్టులో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆరుగురు క్రీడాకారులు ఎంపికై శిక్షణ పొందుతున్నారు.

### కోలిండియా హాకీ ప్రాబబుల్స్ జట్టుకు ఎంపిక..

శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన తోట సురేశ్ ఓసీపీ ఈపీ ఆపరేటర్, ఎద్దు సదయ్య ఎస్అండ్‌పీసీ, జీ నరేందర్ కోలకట్టర్ ఆర్కే 7, బీ తిరుపతి జనరల్ మజ్దూర్ ఎస్ఆర్‌పీ ఓసీపీ, జీ శ్రీకాంత్ ఎంవీ డ్రైవర్ ఆర్కే 7, ఎల్ రాజేశ్ కోల్‌కట్టర్ ఆర్కే 7 కార్మిక క్రీడాకారులున్నారు. అలాగే గులాం గౌస్ సెక్యూరిటీ గార్డు కొత్తగూడెం, ఎస్ సంతోష్ జనరల్ మజ్దూర్ వీకేపీ ఆర్జీ–2, అగ్గి నాగరాజు సెక్యూరిటీ గార్డు ఆర్జీ–3, బీ శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డు హైదరాబాద్, ఎస్ శివకృష్ణ సీనియర్ మైనింగ్ సర్దార్ కేకే 5 మందమర్రి, ఏ గోపీకృష్ణ జనరల్ మజ్దూర్ ఓసీపీ–3 ఆర్జీ–2, బీ రాజ్‌కుమార్ జనరల్ మజూదర్ ఐకే 1ఏ కొత్తగూడెం, టీ రవికుమార్ టెండాల్ మణుగూరు, ఏ మహేశ్ వెల్డర్ వీకే 7 కొత్తగూడెం, సీహెచ్ ప్రసాద్ సపోర్ట్ మెన్ కేటీకే 5 భూపాలపల్లి, బీ వినోద్ బదిలీ వర్కర్ జీడీకే 1అండ్3 ఆర్జీ–1, ఎస్ క్రాంతికిరణ్ బదిలీ వర్కర్ కేకే 5 మందమర్రి, ఎన్ అన్వేశ్ వార్డు అసిస్టెంట్ బెల్లంపల్లి, జీ రాజేశ్ కుమార్ హెండ్ ఓవర్‌మెన్ కేకే 5 మందమర్రి, ఎండీ పాషా వార్డు అసిస్టెంట్ ఆర్జీ–1, పీ రాజా నిఖిల్ జనరల్ మజ్దూర్ ఆడ్రియాల ప్రాజెక్టు ఆరీ3 కార్మిక క్రీడాకారులు ఎంపికయ్యారు.

## యాసంగి పనులు ముమ్మరం..

***బోథ్ మండలంలో*** *అన్నదాతలు యాసంగి పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. వానకాలం పంట కింద సాగుచేసిన సోయాబిన్ పూర్తవడంతో ఆ పొలాల్లో దుక్కి దున్నించారు. శనగ, మక్క, విత్తనోత్పత్తి జొన్న, జోన్న సాగు చేస్తున్నారు. చాలా మంది రైతులు విత్తనాలు వేయడం పూర్తిచేశారు. వర్షాకాంలో నీరు నిలిచి దుక్కి దున్నేందుకు వీలు లేని రైతులు, ప్రస్తుతం విత్తనాలు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం సుమారు 11 వేల ఎకరాల్లో శనగ, మక్క, విత్తనోత్పత్తి జొన్న, జొన్న, గోధుమ, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. ట్రాక్టర్, ఎడ్ల సాయంతో సీడ్ డ్రిల్ మిషిన్లతో శనగ విత్తనాలు వేస్తున్నారు. మోటర్లసాయంతో స్ప్రింక్లర్లతో నీటితడులు అందిస్తున్నారు.* **- బోథ్, డిసెంబర్ 3**



ట్రాక్టర్ సీడ్ డ్రిల్ మిషిన్ సాయంతో శనగ విత్తనాలు వేస్తున్న రైతు